కర్మయోగ మాసము 01.04.2016

# కర్మయోగము - 1

**ఈ వారం మనము కర్మయోగంలో వేర్వేరు అభ్యాసాలను చేద్దాం -**

♦ **అమృతవేళ -** కళ్ళు తెరుచుకోగానే బాబా మాటలే వినిపించాలి - లేవండి పిల్లలూ! మీ భక్తులు మిమ్మల్ని పిలుస్తున్నారు... ప్రకృతి మీ కోసం ఎదురు చూస్తుంది... మీరు వారికి సకాశ్‌ను ఇవ్వాలి...

- పరమ సద్గురువైన బాప్‌దాదా ఆశీర్వాద హస్తం నా తలపై ఉంది... వారి చేతి నుండి శక్తుల రంగు రంగుల కిరణాలు వెలువడి నాలో కలిసిపోతున్నాయి...

- 5 స్వరూపాల డ్రిల్.

♦ **స్నానం చేస్తూ -** ఇష్టదేవినైన నేను నా శరీరమనే మందిరాన్ని శుభ్రపర్చుకుంటున్నాను...

♦ **అద్దం చూసుకుంటూ -** భృకుటి సింహాసనంపై విరాజమానమై ఉన్న మెరుస్తున్న ఆత్మను చూడాలి...

♦ **బట్టలు మార్చుకుంటూ -** ఒకసారి మెరుస్తూన్న ఫరిశ్తా డ్రెస్ తొడుక్కుంటే మరోసారి దేవతా డ్రెస్‌ను తొడుక్కోవాలి...

♦ **ఆడుకుంటూ లేక వ్యాయామం చేస్తూ -** బుద్ధితో జ్యోతిర్బిందువైన బాబాను పట్టుకోవడము...

♦ **మురళి వింటూ -** మురళి వినిపించడానికి బాబా పరంధామం నుండి అవతరించారు, అలాగే నేను కూడా ఈ దేహంలోకి అవతరించాను మురళి వినడానికి - మురళి వింటూ ఈ విషయాన్ని 5 సార్లు గుర్తుకు తెచ్చుకోండి...

♦ **భోజనం చేస్తూ -** నేను బాబా ఒడిలో ఉన్నాను... బాబా తమ చినరాజాకు తమ స్వహస్తాలతో భోగ్ పెడ్తున్నారు...

♦ **నీళ్ళు, టీ, పాలు త్రాగుతూ -** ముందుగా ఈ పదార్థానికి దృష్టితో పవిత్ర వైబ్రేషన్లను ఇచ్చి తర్వాత త్రాగాలి...

♦ **కర్మక్షేత్రంలో -** నేను జ్ఞాన సూర్యుడైన శివబాబా కిరణాల క్రింద ఉన్నాను...

♦ **ఇతరులతో మాట్లాడేటప్పుడు -** ఆత్మిక దృష్టిని అభ్యసించాలి...

♦ **ఫోన్ గంట వింటూ -** బాబా అడుగుతున్నారు - పిల్లలూ, ఎక్కడున్నారు? ఏమి చేస్తున్నారు? నా స్మృతిలో ఉన్నారా? స్వర్గ వారసత్వం గుర్తుందా?

♦ **మెట్లు ఎక్కుతూ-దిగుతూ ఉన్న సమయంలో -** నా ప్రతి అడుగులో పదమాలు నిండి ఉన్నాయి...

♦ **లిఫ్టులో -** ఇప్పుడు నేను తిరిగి ఇంటికి వెళ్ళాలి...

♦ **తిరుగుతున్నప్పుడు -** ఫరిశ్తా స్వరూపం ద్వారా పూర్తి విశ్వానికి సకాశ్‌ను ఇవ్వాలి...

♦ **నిద్రిస్తున్నప్పుడు -** నేను విష్ణు చతుర్భుజుడిని... శేష శయ్యపై విశ్రమిస్తున్నాను...

■ **కర్మయోగుల కొరకు -** ప్రియమైన కర్మయోగుల్లారా! ఇప్పుడు సమయపు పిలుపు - మనం కర్మయోగులుగా అవ్వడము. దానితో పాటు యోగ ప్రయోగం కూడా చెయ్యాలి. యోగంతో మనం సాక్షాత్తూ సాక్షాత్కారమూర్తులుగా అవుతాము మరియు యోగం యొక్క సఫల ప్రయోగంతో ఈశ్వరీయ సేవలకు ఒక కొత్త రూపును అందించగలము. మరి రండి, కర్మయోగ పథంలో ముందుకు వెళ్దాము.